మనం అమరావతి

మంగళవారం | 2 | జనవరి | 2018 | పేజీలు : 8

(Dwaraka) https://t.me/telugudailynews

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



2 లో

వహ్వా.. వీరతాగుడు

- డిసెంబరు 31 ఒక్కరోజు రూ. 5.06 కోట్లు అమ్మకాలు
- గతం కంటే పెరిగిన మద్యం అమ్మకాలు
- జిల్లాకు రెండవ స్థానం
- స్వర్గంలో విహరిస్తున్న మద్యం ప్రియులు
- మద్యానికి బానిసలవుతున్న మైనర్‌లు
- రోడ్డున పడుతున్న కుటుంబాలు



గుంటూరు, జనవరి 1, మనం ప్రతినిధి:

జిల్లాలో మద్యం అమ్మకాలు అంబరాన్ని అంటాయి. డిసెంబరు 31న ఒక్కరోజే రూ. 5.06కోట్లు అమ్మకాలు జరిగాయంటే మద్యం ప్రవాహం ఏస్థాయిలో ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో మద్యం అమ్మకాల్లో మొదటి స్థానంలో వైజాగ్ ఉండగా రెండవ స్థానంలో గుంటూరు జిల్లా ఉండటం గమనార్హం. ప్రతిఒక్కరూ నూతన సంవత్సరాన్ని చాకుగా చేసుకొని పీకలదాకా మద్యం లాగించారు. బార్ అండ్ రెస్టారెంట్‌లు, వైన్స్, లాడ్జిలు మద్యం ప్రియులతో కిటకిటలాడాయి. కొన్ని చోట్ల మైనర్‌లకు కూడా మద్యాన్ని అమ్మడం విశేషం. మునుపటితో పోలిస్తే డిసెంబరు నెలలో మద్యం వినియోగం బాగా పెరిగిపోయింది. 2016 సంవత్సరంతో పోలిస్తే బీరు, మద్యం అమ్మకాల్లో బోలెడు వ్యత్యాసం కనబడుతుంది. బెల్టు దుకాణాలను ప్రభుత్వం నియంత్రిస్తున్నా వినియోగం ఎంతమాత్రం తగ్గడం లేదు. కోట్ల రూపాయలను మందుబాబులు విచ్చల విడిగా ఖర్చుపెట్టేశారు. న్యూఇయర్ అంటే మద్యం లేనిదే బండి నడవదు. దీంతో డిసెంబరు 31వ తేదీ రోజు రికార్డు స్థాయిలో అమ్మకాలు జరిగాయి. నీళ్లు దొరకని ప్రాంతాలు ఉన్నాయి కానీ.... మద్యం దొరకని ప్రాంతాలు లేవంటే అతిశయోక్తి కాదు. ప్రతిఒక్కరూ మద్యానికి బానిసలై ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటున్నారు. కొంత మంది చిన్నవయసు నుంచే మద్యానికి బానిసలై తిరిగిరాని లోకాలకు వెళుతున్నారు. ఫలితంగా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. ఇంటి అద్దెలు ఇంత ఎక్కువగా ఉండేవి కావు. గ్రామీణ ప్రాంతాల్లో అయితే పాలు, పెరుగు అనేవి కొనాల్సిన అవసరం కూడా ఉండేది కాదు. నిత్యావసర సరుకుల ధరలు చాలా తక్కువగా ఉండటంతో గడిచేది. కానీ నేడు పోటీ ప్రపంచం మారింది. ఇంటి అద్దెలు, నిత్యవసర సరుకులు, పాలు ఇలా ప్రతిఒక్కటీ పెరగడంతో కుటుంబాలు గడవడమే అంతంతమాత్రంగా ఉంది. చిన్న చిన్న ప్రైవేటు ఉద్యోగాలు చేసుకుంటూ వచ్చే జీతాలు కుటుంబాలు గడవడానికే సరిపోతున్నాయి. మద్యంతో మధ్యతరగతి కుటుంబీకులు జీవనపరిస్థితులు ప్రస్తుతం కడుదుర్భరంగా గడిపే పరిస్తితి నెలకొంది. మద్యంతో భార్య, భర్తల మధ్య వివాదాలు ఏర్పడి కుటుంబాలు విచ్చన్నమై చివరకు విడాకులకు దారితీసిన పరిస్థితులు కోకొల్లలు ఉన్నాయి. ఇంత జరుగుతున్నా కానీ ప్రభుత్వం మద్యం నిర్మూలన విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం శోఛనీయం.

డిసెంబరు 31న మద్యం అమ్మకాలు..

	మద్యంకేసులు	బీర్‌లు	రూ. కోట్లలో
గుంటూరు1	4130	1490	1.93
గుంటూరు2	4915	1575	2.18
గుంటూరు3	2285	576	0.95
మొత్తం:		రూ. 5.06.	

కొత్త ఏడాదికి.. ఘన స్వాగతం



- మంత్రి దేవినేని ఉమాకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య
- మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

నందిగామ, జనవరి 1, మనంన్యూస్: రాష్ట్ర ప్రజలు నూతన సంవత్సరంలో ఆనందాలతో గడపాలని, ప్రతిఒక్కరికీ మేలు జరగాలని రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. విజయవాడ జలవనరుల శాఖామంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘణంగా జరిగాయి. ఈ వేడుకల్లో నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మంత్రి ఉమాను కలిసి పుష్పగుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలందరూ ఆనందంగా గడపాలని, 2018 అందరికీ కలిసి రావాలని, ప్రతిఒక్కరూ అభివృద్ధి చెంది సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

మంత్రి ఉమాకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో కంచికచర్ల జెడ్పీటీసీ కోగంటి బాబు, కంచికచర్ల మార్కెట్ యార్డు ఛైర్మన్ నన్నపనేని లక్ష్మినారాయణ, అన్నదాత రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



గన్నవరం: భారత ఉపరాష్టపతి శ్రీ వెంకయ్యనాయుడు గారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న శాసనసభ్యులు డా. వల్లభనేని వంశీ తన్నవరం బావులపాడు మండలపార్టీ అధ్యక్షులు పడమట సురేష్, వీరమాచనేని సత్యప్రసాద్



2 లో..

ఆక్వాసాగులో సాగులో నూతన ప్రయోగం

(Dwaraka) https://t.me/telugudailynews

ఆక్వాసాగులో సాగులో

నూతన ప్రయోగం

- ఏడాదికి మూడుపంటలు ఆదాయం ఐదింతలు
- ఆదర్శరైతు నరేంద్రవర్మ



బాపట్ల జనవరి 1 (మనంన్యూస్ ప్రతినిధి): చేపల,రొయ్యల ఏగుమతులద్వారా రాష్ట్రానికి ఏటా రూ.6.వేలకోట్ల విలువైన విదేశీమరకద్రవ్యం లభిస్తుంది. ఆక్వారంగంలో రెండంకెల అభివృద్ధిని సాధించేందుకు ఆక్వాసాగ, చేపలసాగు చేస్తున్న రైతులకు భారీఎత్తున నిధులు రాయితిలు అందించి, ప్రోత్సహిస్తుంది. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తుంది. గుంటూరు జిల్లాలో ప్రప్రధమంగా పిట్టలవానిపాలెంకు చెందిన, ఆక్వారైతు వేగేశన నరేంద్రవర్మరాజు హెచ్.డి.పి.ఈ.(హై డెన్సిసిటీ పాలిథిన్ మెంబ్రెయిన్) షీట్లతో ప్రయోగత్మకంగా ఆక్వాసాగును చేపట్టారు. ఈ విధనంలో సాగుచేయటంవల్ల రొయ్యల ఉత్తత్పి 5 రెట్లకు పెరిగిందని, ఏడాది 3పంటలు సాగుచేయవచ్చని,అభ్యుదయ ఉత్తమ ఆక్వారైతుగా ముఖ్యమంత్రి చేతులమీదుగా అవార్డు అందుకున్న నరేంద్రవర్మ తెలిపారు.జిల్లాలో బాపట్ల రేపల్లె నియోజకవర్గాల్లో 15 వేల ఎకరాల్లో రొయ్యలను సాగుచేస్తుఆన్నరు. సాధారణంగా చెరువులను శుభ్రం చేసి ఆక్వాసాగుకు సిద్ధం చేస్తున్నారు. చెరువులో నీరు పెట్టిన తర్వాత రొయ్యల పిల్లలను వేసి పెంచుతున్నారు. గత ఐదేళ్లగా వనామీ రొయ్యలను ఎక్కవగాసాగుచేస్తున్నారు. గత రెండేళ్ళుగా రోగాలు ఎక్కువగా వచ్చి రొయ్యల దిగుబడి బాగా పడిపోయింది. పెట్టుబడి ఖర్చు రెండింతలు పెరిగింది. చెరువులో వేసిన పిల్లల్లో 60 నుంచి 70 శాతం రొయ్యలు మాత్రమే బతికి పెరుగుతున్నాయి. మేత ఖర్చు బాగా పెరిగింది.అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు తగ్గటం వల్ల దేశీయంగాను ధరలు పడిపోయాయి.చెరువులో వేసిన మేతను రొయ్యలు పూర్తిగా తినటం లేదు. వృధా మేత అడుగు భాగానికి చేరి వ్యర్థాలుగా మారి వాయువుల(గ్యాస్‌లు)ను ఉత్పత్తి చేస్తోంది. రొయ్యల రెట్టలు వీటితో కలుస్తుఆన్నయి.

దీనివల్ల ఫంగల్,వైరస్ వ్యాప్తి చెంది వైట్‌గట్,వైట్ పికల్ మేటర్, వైట్ స్పాట్ లాంటి వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయి. వాటిని నివారించడానికి మందులు ఎక్కువగా చల్లాల్సి వసోతంది. ఫలితంగా పెట్టుబడి ఖర్చు పెరగడంతోపాటు రొయ్యలు సరిగా ఎదగడంలేదు. మంచి ధర లభించడంలేదు. ఏడాదిగా ఆక్వా రంగంల పరిస్థితి బాగాలేదు.ఈ నేపధ్యంలో విదేశాల్లో ఆక్వా సాగులో ఉపయోగిస్తున్న హెచ్‌డీపిఈ షీట్ల పరిజ్ఞానాన్ని ప్రయోగాత్మకంగా మన జిల్లాలోను ఉపయోగించాలని పలువురు అభ్యుదయ ఆక్వా రైతులు ముందుకు వచ్చారు. ఈ విధానంలో రొయ్యలకు పెంచడం వల్ల ఎంతో మేలు కలుగుతుందని ఆక్వా నిపుణులు చెబుతున్నారు.తొలుత చెరువులో హెచ్‌డీపీఈ షీట్లను వేస్తారు. చెరువల వద్దే రేస్‌వే నర్సరీట్యాంకులనను ఏర్పాటుచేసి నెల రోజులపాటు రొయ్యలపిల్లలనువాటిలో పెంచుతారు. ఆ తర్వత చెరువు నీటిలోకి పిల్లలనను వదులుతారు. దీని వల్ల పిల్లల్లోరోగనిధకశక్తి పెరుగుతుంది. సాధారణంగా ఎకరాకు లక్ష పిల్లలను వదిలితే, ఈ విధానంలో మూడు లక్షల రొయ్య పిల్లలను పెంచవచ్చు వృధా అయ్యే రొయ్యలమేత 25 శాతం వరకు తగ్గుతుంది పెట్టుబడి ఆదా అవుతుంది. చెరువులో రొయ్యలు వ్యర్థాలను నీటిలో అడుగున చేరిన మేత వ్యర్థాలను సెజ్ మోటరు ద్వారా బయటకు తోడతారు. ఆ నీటిని రీసైకిల్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లలో శుద్ధిచేసి మరలా నీటిని చెరువులోకి పంపుతారు.

ఈ విధానంలో చెరువు అడుగుభాగం కలుషితం కాదు. చెరువు అడుగు భాగంలో భూమి ద్వారా రొయ్యలకు రోగాలు రావు. సాధారణ సాగు విధానంలో ఓ సారి పంట వేసి తీసుకున్న తర్వాత మరలా కొత్తపంట వేయాలంటే చెరువును ఎండబెట్టి శుభ్రం చేయాలి. దీనికి రెండు, మూడు, నెలల సమయం పడుతుంది. అదే హెచ్‌డీషీఈ షీట్లు వేసిన చెరువులను అయితే వెంటనే శుభ్రం చేసి మరలా కొత్త పంట వేయవచ్చు. ఏడాదికి మూడు పంటలు సులభంగా సాగుచేయవచ్చు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

గుంటూరు, మనంన్యూస్: కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరికీ శుభం కలగాలని పౌరసర ఫరాల శాఖా మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆకాంక్షించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరిం చుకొని చిలకలూరిపేట పట్టణంలోని మంత్రి ప్రత్తిపాటి నివాసం వద్ద కోలాహలం నెలకొంది. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో న్యూఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. నియోజకవర్గం నలుమూలల నుంచే కాక జిల్లాకు చెందిన ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రి నివాసానికి చేరుకుని ఆయనకు శుభాకాం క్షలు తెలిపారు. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతి నిధులు పెద్ద ఎత్తున వచ్చి మంత్రిని పూల మాలలు, శాలువాలతో ముంచెత్తారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో టీడీపీ ముస్లిం మైనార్టీ యువత ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.



కేక్ కట్ చేస్తున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



కేక్ కట్ చేస్తున్న వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రి రాజశేఖర్

ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

నూతన సంవత్సరంలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వైసీసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రి రాజశేఖర్ ఆకాంక్షించారు. చిలక లూరిపేట పట్టణం లోని ఆయన నివా సానికి పార్టీ శ్రేణులు తరలివచ్చి శుభా కాంక్షలు తెలిపారు. మున్సిపల్ కౌన్సి లర్లు, సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, నియోజక వర్గం నుంచి పెద్ద ఎత్తున అభిమానులు చేరుకుని మర్రికి శుభాకాంక్షలు తెలిపారు.

వివిధ రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సేవా సంస్థ లు, ప్రభుత్వ కార్యాలయాల్లో న్యూఇయర్ వేడుక లు కోలాహలంగా జరిగాయి.

స్థానిక పాటిమీదలోని ప్రగతీ ఇంగ్లీష్ మీడియం స్కూలులో జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ ఈదర పూర్ణచంద్రరావు కేక్ కట్ చేశారు. విద్యా ర్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు రంగురంగుల వస్త్రాలు ధరించి గ్రీటింగ్ కార్డుల తో ఒకరి కొకరు శు భాకాం క్షలు తెలుపు కున్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ గోపాళం శ్రీకాం త్, వెన్నెల, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.



ప్రగతీ స్కూలులో విద్యార్థుల సందడి

పెద్ద ఇటికంపాడులో ఇరు సామాజిక వర్గాల మధ్య ఘర్షణ

టెన్షన్, టెన్షన్

పొన్నూరు, జనవరి 01, మనం న్యూస్:
పొన్నూరు మండలం ఇటికంపాడు గ్రామంలో రెం డు సామాజిక వర్గాల మధ్య చెలరేగిన స్వల్ప వివా దం ఘర్షణకు దారితీసింది. నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న సందర్భంలో యు వకుల మధ్య ఘర్షణ రెండు వర్గాల మధ్య ఘర్షణ గా దారితీసి గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొ న్నాయి. ఈ క్రమంలో మసీదుమీద దాడిచేశారని ఒక వర్గం, అంబేద్కర్ విగ్రహానికి మట్టిపూశారని మరో వర్గం ఫిర్యాదుచేసుకున్నాయి. ఈ సంఘ టనతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొ న్నాయి. గత రాత్రి నుండి గ్రామం పోలీస్ పహా రాలో వుంది. ఈ క్రమంలో మసీదుపై రాళ్ళదాడి చేశారని ఒక వర్గం, అంబేద్కర్ విగ్రహానికి మట్టి పూశారని మరో వర్గం ఫిర్యాదు చేసుకోవటంతో చిలికి చిలకి గాలివానలా మారింది. మసీదుపై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఒక వర్గం, అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించి న వారిని అరెస్ట్‌చేసి కఠి న చర్యలు తీసుకోవాల ని మరో వర్గం డిమాం డ్ చేస్తూ ర్యాలీలు, ధ ర్నాలు చేపట్టారు. ఈ ఘటనపై పొన్నూరు రూ రల్ సి.ఐ. మాట్లాడుతూ రెండు ఘటనలపై కేసు లు నమోదుచేసి దర్యా ప్తు చేస్తున్నామని చట్టప రంగా నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటా మని తెలిపారు. ఇరువర్గాల మధ్య శాంతిని నెలకొల్పి సమస్యను సామరస్యంగా పరిష్కరించేం దుకు బాపట్ల డి.యస్.పి. గంగాధరం, రూరల్ సి.ఐ. సుబ్రహ్మణ్యంతో కలిసి గ్రామంలో ఇరువర్గాల పెద్దలతో చర్చలు జరుపుతున్నారు. ఇరువర్గాల మధ్య గతంలో కూడా చిన్న చిన్న గొడవల వల్ల కేసులు వుండటంతో సమస్యను సున్నితంగా పరిష్కరించేందుకు గ్రామంలో శాంతి కమిటీని నెలకొల్పి సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు పోలీసులు కృషిచేస్తున్నారు. ఈ నేపధ్యంలో గ్రామస్తులు కూడా సమస్య పరిష్కారంలో పంతాలు, పట్టింపులకు పోకుండా సమస్య పరిష్కారానికి చేయూత నివ్వాలని డి.యస్.పి. గంగాధరం కోరారు.



గ్రామస్తులతో చర్చలు జరుపుతున్న డి.యస్.పి. గంగాధరం



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం

(Dwaraka) https://t.me/telugudailynews

భయం భయంగా ప్రయాణం...

పరిమితికి మించిన విద్యార్థులతో నడుస్తున్న ఆటోలు

ఒక్కొక్క ఆటోలో 18 మంది విద్యార్థులు

సత్తెనపల్లి, డిసెంబర్ 01(మనం న్యూస్): అతివేగం.. అపై పరిమితికి మించిన విద్యార్థులతో నియోజకవర్గంలో ఆటోలలో పాఠశాలలకు తరలిస్తున్నారు. ప్రతి రోజు ఇతర గ్రామాల నుంచి విద్యార్థులను ప్రమాదాల అంచున పాఠశాలకు వెళ్తున్నారు. ఒక్కొక్క ఆటోలలో డ్రైవర్‌కు ఇరువైపులా నలుగురు విద్యార్థులు మధ్యలో 10 మంది, వెనుకాల నలుగురు కూర్చొపెట్టుకొని వెళ్తున్నారు. ఉపాధ్యే ధ్యేయంగా ఆటో డ్రైవర్లు ప్రతినెలా ఒక్కొక్కవిద్యార్థిని నుంచి రూ.3వేలు వారి తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తున్నారు. ఈ విధంగా ఆటోకు 5గురు లేకు 6గురు కూర్చొవలసిన విద్యార్థులను ఈ ఆటలలో మొత్తం 10నుంచి 15మంది పిల్లలను కూర్చొబెట్టి అతివేగంతో పాఠశాలలకు తరలిస్తున్నారు.

ప్రమాదం జరిగితే...

అతివేగంతో పరిమితికి మించిన ఆటోలు ప్రమాదానికి గురి అయితే విద్యార్థులకు హాని కలుగుతుంది. ఇటీవల ఫిరంగిపురం మండలం రేపూడి వద్ద జరిగిన ఆటో ప్రమాదంలో నలుగురు విద్యార్థులు మృత్యువాత పడ్డారు. ఇప్పటికైనా



ఆటోలలో ఉన్న విద్యార్థులు

పోలీసులు, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా ఓవర్‌లోడు అధికవేగంతో వెళ్తున్న వాహనాలను అడ్డుకట్ట వేయాలని సంబంధిత డ్రైవర్లు, యజమానులపై చర్యలు తీసుకోవాలని పలువురుకోరుతున్నారు.

నేటి నుంచి జన్మభూమి - మాఊరు ప్రారంభం

వట్టిచెరుకూరు, జనవరి1, మనం న్యూస్ ః రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి- మాఊరు కార్యక్రమం మండలంలో మంగళవారం నుంచి ప్రారంభం కానుందని ఎంపీడీవో సుధాకర్ సోమవారం తెలిపారు. రెండవ తేదీన ఉదయం కోవెలమూడి గ్రామంలోను, మద్యాహ్నం కారంపూడిపాడు గ్రామం, 3వతేదీన ఉదయం అనంతవరప్పాడు, మద్యాహ్నం లేమల్లెపాడు, 4వ తేదీన పల్లపాడు, సొపాడు, 5వతేదీన యామర్రు, గారపాడు, 6న చింతపల్లిపాడు, కుర్నూతల గ్రామాల్లోను జరుగుతుందని తెలిపారు. 8వ తేదీన కొర్నెపాడు, పుల్లడిగుంట, 9న చమళ్లమూడి, వింజనంపాడు, 10న ముట్లూరు, కాట్రపాడు, 11న మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని చెప్పారు. మండల స్థాయి అధికారులందరూ తమ శాఖలకు చెందిన నివేదికలతో కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు. హాజరు కాని అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక ప్రజాప్రతినిదులు ఆయా గ్రామాల్లో జరిగే జన్మభూమి –మాఊరు కార్యక్రమంలో గ్రామస్థులను అధిక సంఖ్యలో హాజరయ్యే విధంగా చూడాలన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

గన్నవరం: గన్నవరం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 2018 నూతన సంవత్సర వేడులకను సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన న్యూ ఇయర్ కేకును పార్టీ యువజన నాయకులు దుట్టా రవిశంకర్ తో కలిసి పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకట్రావు కట్ చేశారు. పార్టీ శ్రేణులకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా తరలి వచ్చిన పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు యార్లగడ్డను కలిసి నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కొత్త ఏడాదిలో పార్టీని మరింత మలోపేతం చేయాలని ప్రజా సమస్యల పరిష్కరానికి నిరంతరం పాటుబడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు కోటగిరి వరప్రసాదరావు కాసరనేని గోపాలరావు, ఎండీ గాసాని, నక్కా గాంధీ, యార్కరెడ్డి నాగిరెడ్డి, తులిమిల్లి ఝాన్సీలక్ష్మి, వింత శంకరరెడ్డి, దేవగిరి ఓంకారెడ్డి, మద్దినేని వెంకటేశ్వరరావు, కోడెమోయిన బాబీ, సర్పంచులు నాలం ప్రవీణ్ కుమార్, తమిశెట్టి రఘుబాబు, కైలే ఆదిలక్ష్మి పలువురు ఎంపిటిసిలు వార్డ్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

షేర్ మహ్మద్‌పేటలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



జగ్గయ్యపేట రూరల్ జనవరి 1 మనం న్యూస్: మండలంలోని షేర్‌మహ్మద్‌పేట గ్రామంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆర్.సి.యం చర్చిలో ఫాధర్ జాన్‌రాజ్, పాస్టర్ ఏలియా లు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అదేవిధంగా గ్రామంలోని సి.ఎస్.ఐ చర్చిలో చర్చినందు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర హైదరబాద్ డి.ఎస్.పి వసంత కుమార్, పాస్టర్ స్వరూప, సైదులు, అన్నెపాగ కిషోర్ బాబు, కె.సుధాకర్, యేసుదాసు, ప్రకాశరావు, బుజ్జిబాబు, చిట్టిబాబు, డి.బాబు, కె.ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి జన్మభూమిమావూరు కార్యక్రమాలు

కైకలూరు, జనవరి 01, మనం న్యూస్: జన్మభూమిమావూరు కార్యక్రమాలు జనవరి 2 నుంచి కైకలూరు మండలం లోని అన్ని గ్రామాల్లొ నిర్వహించునున్నారు 2న కైకలూరు మండలంలోని వేమవరప్పాడు, తామరకొల్లు 3న చటాకాయ్, వదర్లపాడు, గోనెపాడు (మండల పరిషత్ పాఠశాల వద్ద) 4న దొడ్డిపట్ల, రామవరం, నర్సయి పాలెం(మండల పరిషత్ పాఠశాల వద్ద) 5న ఆటపాక(శివాలయం వద్ద), కైకలూరు 6న శ్యామలాంబపురం, వింజరం 7న ఆచవరం, గోపవరం 8న రాచపట్నం, వరహాపట్నం(మార్కెట్ వద్ద), భుజబలపట్నం 9న కొట్టాడ, పెంచికలమర్రు(కమ్యునిటిహాల్ వద్ద), పల్లెవాడ (మండల పరిషత్ పాఠశాల వద్ద) 10న శృంగవరప్పాడు (కమ్యునిటిహాల్ వద్ద), గుమ్మలపాడు (కమ్యునిటిహాల్ వద్ద), పందిరిపల్లిగుడెం, ఆలపాడు 11న సీతనపల్లి గ్రామాల్లో జన్మభూమి మావూరు కార్యక్రమాలు అయగ్రామాల్లొ పంచాయితి కార్యాలయాల వద్ద జరుగుతాయన్నారు. ఇవి యంపిడివో అద్యక్షతన జరుగుతాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పోలీస్‌స్టేషన్‌లో నూతన సంవత్సర వేడుకలు

సత్తెనపల్లి, డిసెంబర్ 01(మనం న్యూస్): పట్టణంలోని మోడల్‌పోలీస్‌స్టేషన్‌లో నూతన సంవత్సర వేడుకలు పట్టణ సీఐ సురేష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. సీఐ సురేష్‌బాబు కేక్ కట్ చేసి సిబ్బందికినూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

జింకాకు సావిత్రి అవార్డు ప్రదానం

సత్తెనపల్లి, డిసెంబర్ 01(మనం న్యూస్): ప్రముఖ చిత్రకారుడు గీతాంజలి అనువాద చిత్రంజలి ఘటించిన ఏకైక రూప శిల్పిబహుముఖ కళాకారుడు జింకా రామారావు కు సావిత్రి అవార్డు ప్రధాన కార్యక్రమం కంఠమనేని వెంకటసాంబశివరావు ట్రస్టు ఆద్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్రములో అందజేశారు. అనంతరం జరిగిన సభకు పలువురు వక్తలు ప్రసంగించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు గంగవరపు వెంకట్రావు, మాతంగి సాంబశివరావు, చల్లా శివారెడ్డి, జానకి రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టియూ ఏపి క్యాలెండర్ ఆవిష్కరణ



ఎస్టియూ ఏపి క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

పెదకూరపాడు జనవరి 1 మనం న్యూస్: మండల వనరుల కేంద్రంలో ఎస్టియూఏపి పెదకూరపాడు మండల అధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎఈవో ఏకుల ప్రసాదరావు చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియూ మండల ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షులు షేక్ షాహిద్ బాబా, కార్యదర్శి పివిడి ప్రసాద్, రవిబాబు, చంద్రశేఖర్, ముజాహిద్, జాన్‌షైదా, నహీంతుల్లా, వరలక్ష్మీ, భారతీదేవి, భాస్కర్ పాల్గొన్నారు.

చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ



చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న రఫి


పెదకూరపాడు జనవరి 1 మనం న్యూస్: మండల కేంద్రంలోని 22 రేషన్ దుకాణం నందు ముస్లిం వెల్ఫేరసమండల అధ్యక్షులు , ఎస్ఎంఆర్ స్టీల్ రఫీ చేతుల మీదుగా చంద్రన్న సంక్రాంతి కానుకను సోమవారం అందించారు. ఈ సందర్భంగా రఫి మాట్లాడుతూ అన్ని పండుగలకు తీపి కానుకలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడుకు దక్కుతుందని అన్నారు.

సమస్యల సత్వర పరిష్కారానికే జన్మభూమి

బాపట్ల రూరల్ జనవరి 1 (మనంన్యూస్ ప్రతినిధి): రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్ఠత్మకంగా చేపట్టిన జన్మభూమి మా ఊరు ఐదవ విడత కార్యక్రమాలు ఈ నెల రెండవతేదినుండి 11 వతేది వరకు జరుగుతాయని, గుంటూరుజిల్లా ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ సోమవారం మనం న్యూస్‌కు తెలిపారు. 2వతేదిన పట్టణంలోని 1,17,19 వార్డులతో పాటు బాపట్ల మండలంలోని గుడిపూడి, పూండ్ల,ఈతేరు, కర్లపాలెం మండలం, నాగరాజుపాలెం, తుమ్మలపల్లి, పి.వి.పాలెం మండలం కోడూరు, కోమాలి, గ్రామలలో జరుగుతాయన్నారు. 3వ తేదిన బాపట్ల మండలం కొండుభొట్లపాలెం, కంకటపాలెం, గోపాపురం,కర్లపాలెం మండలం, దమ్మనవారిపాలెం, పేరలిపాడు,పి.వి.పాలెం మండలంలోని సంగుపాలెం గోకరాజు నల్లిబోయినవారిపాలెంలో జరుగుతాయన్నారు. 11వతేదివరకు జరిగేఈ కార్యక్రమాల్లో నియోజకవర్గంలోని ప్రజలు తమ సమస్యలతో కూడిన దరఖాస్తులను అందించాలన్నారు. సమస్యలను వెంటనే పరిష్కారించటమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టామాన్నారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకొని లబ్ధిపొందాలని, సతీష్ కోరారు. అయనతో పాటు పట్టణ,మండల పార్టీ అధ్యక్షులు తానికొండ దయాబాబు,కావురి శ్రీనివాసరెడ్డి,మండలపార్టీ కార్యదర్శి కిషోర్ తదితరలు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

బాపట్ల టౌన్ జనవరి 1 మనంన్యూస్ :బాపట్ల మాజీ ఎమ్మెల్యే, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటి అధ్యక్షుడు ముప్పలనేని శేషగిరిరావు,మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి, చీరాల గోవర్ధనరెడ్డి,మాజీ కేంద్రమంత్రి, గుంటూరుజిల్లా ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, మాజీ యమ్.పి.పి.,మోదుగుల శ్రీరామరెడ్డి విద్యాసంస్థల నిర్వహకులు మోదుగుల బసవపున్నరెడ్డి తమ కళాశాల ఆవరణలో ప్రత్యేక వేదికను ఏర్పాటుచేసి నూతన సంవత్స కేకునుకట్‌చేసి, నూతన సంవత్సర శుభాకింక్షలు తెలిపారు. తమను అభినందించేందకు విచ్చేసిన వేలాది మంది నియోజకవర్గ ప్రజలకు భారీగా అల్పాహారం,భోజనం ఏర్పాటు చేశారు.ఎమ్.పి.పి. మానం విజేత, మున్సిపల్ ఛైపర్సన్ తోటమల్లీశ్వరి తన ఇంటి వద్ద నూతన సంవత్సర కేకును కట్‌చేసి, పట్టణప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సర కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపినవారిలో బాపట్ల డి.యస్.పి.జి.గంగాధరం,తహశీల్‌దార్ టి.వలయ్య, ఎమ్.ఇ.ఓ.నిరంజన్, మున్సిపల్ కమీషనర్ టి.వెంకట కృష్ణయ్య పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా, వేభవోపేతంగా జరిగాయి.



ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

(Dwaraka) https://t.me/teluguDailynews

జిడిఎంఎంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

జిడిఎంఎం కళాశాల డైరెక్టర్ సురేష్‌కుమార్



జిడిఎంఎం ఇంజనీరింగ్ కళాశాల క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డైరెక్టర్, ప్రిన్సిపాల్

నందిగామ, జనవరి 1, మనంన్యూస్ : విద్యార్థులు విద్యార్థి దశ నుండే క్షృంతో చదువుకోవాలని, చిన్నప్పటి నుండే చదువులో రాణించడం వల్ల ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని జిడిఎంఎం ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ జి సురేష్‌కుమార్, ప్రిన్సిపాలల్ ధారా విక్రమ్‌లు పేర్కొన్నారు. స్థానిక జిడిఎంఎం ఇంజనీరింగ్ కళాశాలలో పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ ఆహ్లాదాన్ని కలిగించే నృత్యాలు గీతాలతో ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించినట్లు కళాశాల అడ్మినిస్ట్రేటివ్ అధికారి జి ప్రవీణ్‌కుమార్ సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల డైరెక్టర్ సురేష్‌కుమార్ ప్రసాద్ విచ్చేసి విద్యార్థిని విద్యార్థులకు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాల్లో నూతన క్యాలెండర్, డైరీని ప్రిన్సిపాల్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం క్యాలెండర్, డైరీ, స్వీట్లన విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు, అధ్యాపకులకు ఈ సంవత్సరం ఎంతో అనుకూలిస్తుందని, అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతారని ఆకాంక్షించారు. విద్యార్థులందరికి శుభాకాంక్షలు తెలిపారు.

సియోను ప్రార్ధనా మందిరంలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

ప్రజలందరు సంతోషంగా ఉండాలి

ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జివి ప్రసాదరావు



సియోను ప్రార్ధనా మందిరంలో నూతన సంవత్సర కేక్‌ను కట్ చేస్తున్న ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర గురువిందపల్లి వరప్రసాదరావు

నందిగామ, జనవరి 1, మనంన్యూస్ : 2018 సంవత్సరం ప్రజలందరికీ మంచి జరగాలని, సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జివి ప్రసాదరావు పేర్కొన్నారు. స్థానిక సియోను ప్రార్ధనా మందిరంలో 2018 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించామని సంఘ కాపరి ఫాస్టర్ జి సురేష్ తెలిపారు. ఆదివారం రాత్రి నూతన సంవత్సర ప్రత్యేక ఆరాధన కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా వాయిస్ ఆఫ్ గాడ్ మినిస్ట్రీస్ ఛైర్మన్ గురువిందపల్లి వరప్రసాదరావు హాజరై సంఘస్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ప్రత్యేక ఆరాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ 2018 సంవత్సరం ప్రతి వ్యక్తికి ఆదాయాన్ని, అభివృద్ధిని కలుగచేయాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఈ నూతన సంవత్సరంలో కుటుంబం, వ్యక్తులు ఆనందంగా గడపాలని ఆయన కోరుకుంటూ నందిగామ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం ప్రార్ధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు, విద్యార్థులు, పాల్గొన్నారు. సియోను ప్రార్ధనామందిరం వారు, యూత్ మినిస్ట్రీస్ జి సుమంత్ ప్రసాద్ ఆధ్వర్యంలో పలు క్రిస్టియన్ గీతాలు ఆలపించారు. అనంతరం కేక్ కట్ చేసి సంఘస్తులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలను సంఘ కాపరి జి సురేష్, జి సువర్ణప్రసాద్, జి ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో గడపాలి

వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మొండితోక జగన్‌మోహనరావు



నూతన సంవత్సర వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త మొండితోక జగన్‌మోహనరావు

నందిగామ, జనవరి 1, మనంన్యూస్ : గడిచిన సంవత్సరం అనుభవాలను నెమరు వేసుకుంటూ కొత్త సంవత్సరంలో సంవత్సరంలో ఎదురయ్యే సరికొత్త సవాళ్ళను తట్టుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జగన్‌మోహనరావు కేక్ కట్ చేశారు. నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ చేశారు. జగన్‌మోహనావు మాట్లాడుతూ కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు కలుగ చేయాలని, గత సంవత్సరం మిగిలిన చేదు తీపి అనుభవాలను దృష్టిలో ఉంచుకుని నూతన సంవత్సరంలో అనేక విజయాలు సాధించాలని, ప్రజలందరూ అభివృద్ధి పథంలో నడిచేందుకు కృషి చేయాలని, కొత్త సంవత్సరం నింపిన నూతనోత్సాహంతో పార్టీ కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయానికి తోడ్పాటునందించాలని మొండితోక జగన్‌మోహనరావు ఆకాంక్షించారు. వైసిపి ప్రతిపక్ష హెదాలో ప్రజా సమస్యలే పరిష్కారంగా పని చేస్తుందని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు ప్రజలకు ఎంతగానో మేలు చేస్తాయని, ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు వైసిపి అధినేత చేపట్టిన ప్రజాసంకల్ప యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, తమతమ సమస్యలను జగన్‌మోహన్‌రెడ్డికి చెప్పుకునేందుకు ప్రజలు స్వచ్ఛందంగా సంకల్ప యాత్రలో పాల్గొంటున్నారని జగన్‌మోహనరావు తెలిపారు. వైసిపి అధికారంలోకి రాగానే నవరత్నాల్లాంటి పథకాలు అమలు చేయడమే కాకుండా పేద, బడుగు బలహీన వర్గాల సమస్యలు పరిష్కరించడమే ధ్యేయంగా జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తారని మొండితోక తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులందరు స్థానిక పార్టీ కార్యాలయంలో జగన్‌మోహనరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ చేశారు. అనంతరం గాంధీసెంటర్‌లో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో మొండితోక కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజక వర్గంలోని నాలుగు మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. వైసిపి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ క్యాలెండర్‌ను మొండితోక ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోవెలమూడి వెంకట నారాయణ; వాణిజ్య విభాగ జిల్లా కార్యదర్శి చల్లా బ్రహ్మేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోట బుచ్చయ్యచౌదరి, జిల్లా కార్యదర్శి మంగునూరి కొండారెడ్డి, కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్; నందిగామ, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండల, పట్టణ కన్వీనర్లు కత్తురోజు శ్రీనివాసాచారి, నెలకుదిటి శివనాగేశ్వరరావు, వేమా సురేష్‌బాబు, బండి జానకి రామయ్య, కోటేరు ముత్తారెడ్డి, వెలగపూడి వెంకటేశ్వరరావు, వీరులపాడు జెడ్పీటీసీ సభ్యురాలు షెహనాజ్‌బేగం, నందిగామ, చందర్లపాడు ఎంపిపిలు వల్లంకొండ భద్రకాళి, కస్తాల రవిబాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి ఆవుల రమేష్‌బాబు, జిల్లా ప్రచార కార్యదర్శి తాటి జోషిప్రకాశరావు, రాష్ట్ర యూత్ సంయుక్త కార్యదర్శి కొండా కృష్ణారెడ్డి, మైనార్టీ నాయకులు ఎస్‌ఎం రబ్బానీ, బొమ్మిశెట్టి భాస్కరరావు, యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్; షేక్ కాలిక్, పరిటాల రాము, కంసాని సుగుణ, షేక్ ఫాతిమ, చిరుమామిళ్ళ అశోక్‌బాబు, బొల్లినేని శ్రీనివాసరావు, బొగ్గవరపు రవీంద్ర, గాడిపర్తి కృష్ణకుమారి, పాల్గొన్నారు.

ఆక్వాసాగులో సాగులో నూతన ప్రయోగం

బాపట్ల జనవరి 1 (మనంన్యూస్ ప్రతినిధి): చేపల,రొయ్యల ఏగుమతులద్వారా రాష్ట్రానికి ఏటా రూ.6.వేలకోట్ల విలువైన విదేశీమరకద్రవ్యం లభిస్తుంది. ఆక్వారంగంలో రెండంకెల అభివృద్ధిని సాధించేందుకు ఆక్వాసాగ, చేపలసాగు చేస్తున్న రైతులకు భారీఎత్తున నిధులు రాయితిలు అందించి, ప్రోత్సహిస్తుంది. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తుంది. గుంటూరు జిల్లాలో ప్రప్రధమంగా పిట్టలవానిపాలెంకు చెందిన, ఆక్వారైతు వేగేశన నరేంద్రవర్మరాజు హెచ్.డి.పి.ఈ.(హై డెన్సిసిటీ పాలిథిన్ మెంబ్రెయిన్) షీట్లతో ప్రయోగత్మకంగా ఆక్వాసాగును చేపట్టారు. ఈ విధనంలో సాగుచేయటంవల్ల రొయ్యల ఉత్తత్తి 5 రెట్లకు పెరిగిందని, ఏడాది 3పంటలు సాగుచేయవచ్చని,అభ్యుదయ ఉత్తమ ఆక్వారైతుగా ముఖ్యమంత్రి చేతులమీదుగా అవార్డు అందుకున్న నరేంద్రవర్మ తెలిపారు.జిల్లాలో బాపట్ల రేపల్లె నియోజకవర్గాల్లో 15 వేల ఎకరాల్లో రొయ్యలను సాగుచేస్తుఆన్నరు. సాధారణంగా చెరువులను శుభ్రం చేసి ఆక్వాసాగుకు సిద్ధం చేస్తున్నారు. చెరువులో నీరు పెట్టిన తర్వాత రొయ్యల పిల్లలను వేసి పెంచుతున్నారు. గత ఐదేళ్లగా వనామీ రొయ్యలను ఎక్కవగాసాగుచేస్తున్నారు. గత రెండేళ్ళుగా రోగాలు ఎక్కువగా వచ్చి రొయ్యల దిగుబడి బాగా పడిపోయింది. పెట్టుబడి ఖర్చు రెండింతలు పెరిగింది. చెరువులో వేసిన పిల్లల్లో 60 నుంచి 70 శాతం రొయ్యలు మాత్రమే బతికి పెరుగుతున్నాయి. మేత ఖర్చు బాగా పెరిగింది.అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు తగ్గటం వల్ల దేశీయంగాను ధరలు పడిపోయాయి.చెరువులో వేసిన మేతను రొయ్యలు పూర్తిగా తినటం లేదు. వృధా మేత అడుగు భాగానికి చేరి వ్యర్థాలుగా మారి వాయువుల(గ్యాస్‌లు)ను ఉత్పత్తి చేస్తోంది. రొయ్యల రెట్టలు వీటితో కలుస్తుఆన్నయి. దీనివల్ల ఫంగల్,వైరస్ వ్యాప్తి చెంది వైట్‌గట్,వైట్ పికల్ మేటర్, వైట్ స్పాట్ లాంటి వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయి. వాటిని నివారించడానికి మందులు ఎక్కువగా చల్లాల్సి వసోతంది. ఫలితంగా పెట్టుబడి ఖర్చు పెరగడంతోపాటు రొయ్యలు సరిగా ఎదగడంలేదు. మంచి ధర లభించడంలేదు. ఏడాదిగా ఆక్వా రంగంల పరిస్థితి బాగాలేదు.ఈ నేపథ్యంలో విదేశాల్లో ఆక్వా సాగులో ఉపయోగిస్తున్న హెచ్‌డీపిఈ షీట్ల పరిజ్ఞానాన్ని ప్రయోగాత్మకంగా మన జిల్లాలోను ఉపయోగించాలని పలువురు అభ్యుదయ ఆక్వా రైతులు ముందుకు వచ్చారు. ఈ విధానంలో రొయ్యలకు పెంచడం వల్ల ఎంతో మేలు కలుగుతుందని ఆక్వా నిపుణులు చెబుతున్నారు.తొలుత చెరువులో హెచ్‌డీపీఈ షీట్లను వేస్తారు. చెరువల వద్దే రేస్‌వే నర్సరీట్యాంకులనను ఏర్పాటుచేసి నెల రోజులపాటు రొయ్యలపిల్లలనువాటిలో పెంచుతారు. ఆ తర్వాత చెరువు నీటిలోకి పిల్లలనను వదులుతారు. దీని వల్ల పిల్లల్లోరోగనిధకశక్తి పెరుగుతుంది. సాధారణంగా ఎకరాకు లక్ష పిల్లలను వదిలితే, ఈ విధానంలో మూడు లక్షల రొయ్య పిల్లలను పెంచవచ్చు వృధా అయ్యే రొయ్యలమేత 25 శాతం వరకు తగ్గుతుంది పెట్టుబడి ఆదా అవుతుంది. చెరువులో రొయ్యలు వ్యర్ధాలను నీటిలో అడుగున చేరిన మేత వ్యర్ధాలను సెజ్ మోటరు ద్వారా బయటకు తోడతారు. ఆ నీటిని రీసైకిల్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లలో శుద్ధిచేసి మరలా నీటిని చెరువులోకి పంపుతారు. ఈ విధానంలో చెరువు అడుగుభాగం కలుషితం కాదు. చెరువు అడుగు భాగంలో భూమి ద్వారా రొయ్యలకు రోగాలు రావు. సాధారణ సాగు విధానంలో ఓ సారి పంట వేసి తీసుకున్న తర్వాత మరలా కొత్తపంట వేయాలంటే చెరువును ఎండబెట్టి శుభ్రం చేయాలి. దీనికి రెండు, మూడు, నెలల సమయం పడుతుంది. అదే హెచ్‌డీపీఈ షీట్లు వేసిన చెరువులను అయితే వెంటనే శుభ్రం చేసి మరలా కొత్త పంట వేయవచ్చు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



కేక్‌ను కట్ చేస్తున్న బొల్లా బ్రహ్మనాయుడు



కేక్‌ను కట్ చేస్తున్న వెంకట కోటయ్య

వినుకొండ, జనవరి 01, మనం న్యూస్ : నియోజకవర్గ ప్రజలు పాడిపంటలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని నియోజకవర్గ వైసిపి కన్వీనర్ బొల్లా బ్రహ్మనాయుడు ఆకాంక్షించారు. పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ వైసిపి కన్వీనర్ బొల్లా బ్రహ్మనాయుడు నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు పాడిపంటలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి వైసిపి నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యాలయానికి చేరుకొని బొల్లాకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత యాదవ్ మహాసభ ఆద్వర్యంలో

అఖిల భారత యాదవ్ మహాసభ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మద్దుల వెంకట కోటయ్య యాదవ్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ యాదవ సోదర, సోదరీమణులకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ యాదవులందరూ ఐకమత్యంగా ఉండి, సమాజాభివృద్దిలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. త్వరలో యాదవ హాస్టల్ ప్రారంభించటం జరుగుతుందని, ప్రభుత్వం యాదవ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కేక్‌ను కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు బొరిగొర్ల గోవిందరాజులు, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌కె. గురవయ్య, సెక్రెటరి ఆలు సత్యనారాయణ, నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు యాడిగ గురవయ్య యూత్ అధ్యక్షులు బండిబోయిన నాగరాజు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో

స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ముప్పాళ్ళ జ్ఞానేశ్వరరావు అధ్యక్షత వహించగా జూనియర్ సివిల్ జడ్జి అంబటి ఓంకార్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ వివిధ సంస్థలు బలహీన పడుతున్న నేపథ్యంలో న్యాయ వ్యవస్థ పై బాధ్యత పెరిగిందన్నారు. న్యాయం కోసం వచ్చిన వారి సమస్యలను పరిష్కరించటంలో న్యాయవ్యవస్థ ముందుంటుందన్నారు. అనంతరం జడ్జి ఓంకార్‌ను పలువురు ప్రత్యేకంగా సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా సీనియర్ న్యాయవాది పి.జె.లూకా పుట్టిన రోజును పురస్కరించుకొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు అనగా గోపాల కృష్ణమూర్తి, ఎన్. రామకోటేశ్వరరావు, పి.సైదారావు, ఎం.ఎన్. ప్రసాద్, వెంకిరెడ్డి, సిహెచ్‌ఎల్‌ఎన్.మూర్తి, గోపినాథ్, టి. హనుమంతురావు, ఎం.ఎలీషా, బి. శ్రీనివాసులు, సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు



బిజెపి జెండా ఆవిష్కరణ

బాపట్ల జనవరి 1 (మనంన్యూస్ ప్రతినిధి): బాపట్ల 5వ వార్డు రైలుపేటలో భారతీయజనతపార్టీవారపు స్థూపాన్ని నిర్మించి బి.జె.పి జెండా ఆవిష్కరణను పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆవుల వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వార్డులోని ప్రజల పిల్లలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ మిటాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రెల్లి కాలనీలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నోట్ పుస్తకములు అందజేశారు. ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ వేడుకలు మీ సమక్షంలో జరుపుకోవటం సంతోషంగా వుంటది అంటూ ప్రజల అవసారాలు తీర్చాటమే బి.జె.పి కర్తవ్యం అన్నారు.మోదీ ప్రభుత్వంపై ప్రజలనమ్మకాన్ని వొమ్ముచేయకుండా పార్టీని ప్రజలలోనికి తీసుకువేళాతామన్నారు. అవినీతిరహితపరిపాలనయే బి.జె.పి ప్రధాన ఏజెండా. బి.జె.పి.ఒ.బి.సి.మోర్చ జిల్లా అధ్యక్షులు బి.యస్.ఆర్.యాదవ్ గారి అధ్వర్యంలో భారీ కేకును కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అందరు సంతోషంగా వుండలాని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటి ఆర్గనైజర్ శిఖరం ఫణిరాజశయన్,ఆవుల వసంత లక్ష్మి, బి.జె.పి.బి.సి.నాయకులు తురక గోపి, తిరుపతమ్మ, పిట్టలవానిపాలెం మండల అధ్యక్షుడు శాయి,కర్లపాలెం మండల అధ్యక్షులు కరీముల్లా, బాపట్ల మండల అధ్యక్షులు కె.వి. సత్యానారాయణ, పట్టణ ఉపాధ్యాక్షులు కె. శ్రీనివాసులు, సురపురాజు, కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యాక్షులు కేతినేని తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి మామిడి రమేష్‌కుమార్, సాంస్కృతిక జిల్లా కో కన్వీనర్ కె.వి. రామకృష్ణ,కృష్ణారెడ్డి శివరామరెడ్డి ,బుర్లసాంబయ్య,సుబ్బారెడ్డి,రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కోట్లాది రూపాయితలో పట్టణాభివృద్ధి

ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

బాపట్ల జనవరి 1 (మనంన్యూస్ ప్రతినిధి): బాపట్ల పట్టణంలో రూ.. 20లక్షలతో నిర్మించిన కాకుమాను భావన్నారాయణ గ్రంధాలయ నూతన భవనాన్ని కమ్యూనిటి హాల్‌ను సోమవారం గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగ జరిగిన సభలో అయన మాట్లాడుతూ పట్ణంలో గత ఏడాది 54 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులు చేసామన్నారు. ఈ ఏడాది మరో 80 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. అభివృద్ధే ధ్యేయంగా అహర్నిసలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుకు ప్రజలు తమ అండదండలను అందిచాలన్నారు. మాజీ ఎమ్మెల్యే మంతెన అనంతవర్మ, మున్సిపల్ ఛైర్‌పర్సన్ తోట మల్లీశ్వరి,వైస్ ఛైర్మన్ లేళ్ళ రాంబాబు. మున్సిపల్ కమీషనర్ వెంకట కృష్ణయ్య తెలుగుదేశంపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ అపోలో ఆధ్వర్యంలో అన్నదానం



వృద్ధులకు అన్నదానం చేస్తున్న కాకతీయ అపోలో విద్యార్థులు

నందిగామ, జనవరి 1, మనంన్యూస్ : సమాజంలో సేవే ప్రధాన ప్రతి ఒక్కరూ సేవ చేయాలని, పేదలకు సహాయం చేసేందుకు ముందుకు రావాలని కాకతీయ అపోలో విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ కాపా కార్తికేయ పేర్కొన్నారు. కాకతీయ అపోలో విద్యాసంస్థల్లో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని పదవ తరగతి విద్యార్థులు సౌజన్యంతో మాగల్లు వృద్ధాశ్రమంలో వృద్ధులకు బోజనాలు పెట్టి పండ్లు పంపిణీ చేశారు. అలాగే చందర్లపాడు మండలం కాట్రేనిపాడు అనాధ ఆశ్రమంలో 120 మంది విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, స్వీట్లు పంపిణీ చేశారు. చిన్న వయసులోనే విద్యార్థులకు ఈ రకమైన వాతావరణం కలుగజేసి వారిలో నైతిక విలువలను పెంపొందించే విధంగా ప్రోత్సహించాలని, సమాజానికి ప్రతిఒక్కరూ సేవ చేయాలని పాఠశాల అకడమిక్ డైరెక్టర్ కాపా కార్తికేయ తెలిపారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు ఎస్‌కె కరీముల్లా, డాక్టర్ హసీనాబేగం, విద్యార్థులు, స్కూల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సాయి పతంజలి యోగా అసోసియేషన్ అధ్యక్షులుగా కోటేశ్వరరావు

వినుకొండ, జనవరి 01, మనం న్యూస్ : సాయి పతాంజలి యోగా అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. అసోసియేషన్ అధ్యక్షులుగా కన్నెగండ్ల అనంత కోటేశ్వరరావును సోమవారం ఏకగ్రీవంగా జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులలో కార్యదర్శిగా గోనుగుంట్ల తులసీ బాబు, సెక్రెటరి కాకుమాను రామకోటేశ్వరరావు, సభ్యులుగా చీమకుర్తి వెంకటేశ్వరరావు, చిలంకురి సురేష్‌బాబు, చిలంకూరి కోటేశ్వరరావు, పచ్చిపులుసు రామారావు, దేసు దుర్గారావు, గజవల్లి చిన వెంకటేశ్వర్లు, మోటపోతుల అమర్‌నాథ్, కజ్జాయం సీతారామయ్య, ఆలపాటి మురళీ కృష్ణ, కొత్తమాసు చినరాములు, పులికొండ శ్రీనివాసరావు, బంగి కృష్ణమూర్తి, కోటేశ్వరరావు నాయక్, పాపసాని బ్రహ్మయ్య, రెడ్డి నగేష్, తదితరులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

స్టీల్ బిందెల పంపిణీ



పాల ఉత్పత్తిదారులకు బిందెలు పంపిణి చేస్తున్న దృశ్యం

వినుకొండ, జనవరి 01, మనం న్యూస్ : పాల ఉత్పత్తిదారులకు సదుపాయాలు కల్పించటం అభినందనీయం అని నూజెండ్ల మాజీ ఎంపిపి అమ్మిరెడ్డి అంజిరెడ్డి అన్నారు. పట్టణంలోని కారంపూడి రోడ్డులోని అమ్మిరెడ్డి అంజిరెడ్డి కాంప్లెక్స్‌లో బి.వి.ఆర్ మిల్క్ సెంటర్ ఆధ్వర్యంలో పాల ఉత్పత్తిదారులకు స్టీలు బిందెలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూజెండ్ల మాజీ ఎంపిపి అమ్మిరెడ్డి అంజిరెడ్డి మాట్లాడుతూ బి.వి.ఆర్. మిల్క్ సెంటర్ నిర్వాహకులు బిజ్జం వెంకటేశ్వరరెడ్డి ప్రతి సంవత్సరం పాల ఉత్పత్తిదారులకు పలు రకాల సేవా కార్యక్రమాలు చేపడుతుండటం అభినందనీయం అన్నారు. అనంతరం సుమారు రూ. 20 వేల విలువ చేసే స్టీల్ బిందెలను పంపిణి చేశారు. కార్యక్రమంలో బిజ్జం ప్రసాద్‌రెడ్డి, ముప్పాళ్ళ నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, షేక్. మౌలాలీ, తదితరులు పాల్గొన్నారు.

నందమూరి అభిమానుల కార్యాలయంలో వేడుకలు



లగడపాటిని సన్మానిస్తున్న దృశ్యం

వినుకొండ, జనవరి 01, మనం న్యూస్ : స్థానిక ఎబియం కాంపౌండ్ నందు గల నందమూరి అభిమానుల కార్యాలయం నందు నూతన సంవత్సర వేడుకలు అత్యంత వైభవంగా అభిమానుల మధ్య కోలాహలంగా ప్రముఖ సినీ నిర్మాత తెలుగు యువత నాయకులు లగడపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైభవంగా న్యూ ఇయర్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి లగడపాటి వెంకట్రావు పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గ రైతులు, సోదరులు, నందమూరి అభిమానులు, ప్రజలు పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి నూజెండ్ల జెడ్‌పిటిసి రవి కుమార్ ఆదెమ్మ, ఎంపిపి నంబుల అంజమ్మ, డిసి ఛైర్మన్ సోమేపల్లి బ్రహ్మయ్య, మండల పార్టీ అధ్యక్షులు రావుల మల్లేశ్వరరావు, బిసి, ఎస్సీ నాయకులు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

దినఫలం (జనవరి 2)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. దేవాలయాల సందర్శనకు అవకాశం ఉంది. కొత్త సంవత్సరం బాగానే మొదలవుతుంది. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఉద్యోగంలో కొత్త బాధ్యతలు మీద పడతాయి.శని, గురు గ్రహాలు ప్రతికూలంగా ఉండడం వల్ల ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది.వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయికానీ,ఇంటిపరిస్థితులేప్రతికూలంగా ఉంటాయి.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1.2. 3)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. స్థాన చలనానికి అవకాశం ఉంది. ఆదాయం బాగానే ఉంటుంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. మీ ఆరోగ్యం నిలకడగానే ఉంటుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

కొత్త సంవత్సరం కొన్ని ప్రతికూలతలతో ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కొత్త సంవత్సర ప్రారంభం బాగానే ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. అయితే ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

కొత్త సంవత్సరం ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. ఇంట్లో పిల్లలతో కాలక్షేపం చేస్తారు. ఇల్లు కొనాలనే ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగంలో బదిలీ సూచనలున్నాయి. బాధ్యతలు పెరుగుతాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

కొత్త సంవత్సరంలో బంధుమిత్రులతో శుభ కార్యాల్లో పాల్గొంటారు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. మానసిక ప్రశాంతత తగ్గుతుంది.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ఇల్లు మారే సూచనలున్నాయి.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ట 1,2)

కొత్త ఏడాది బాగానే ప్రారంభం అవుతుంది. నచ్చిన ఉద్యోగానికి మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి.

కుంభం (ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

కొత్త సంవత్సరం బాగానే అనుకూలంగానే ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. వ్యాపారం లేదా స్వయం ఉపాధిలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

వైసిపిలో పలువురికి పదవులు

• రానున్న ఎన్నికల్లో వైకాపా విజయం ఖాయం • వైకాపా నేత జోగి రమేష్



నూతనంగా పదవులు పొందిన వైసిపి నాయకులకు నియామక పత్రాలు అందచేస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త జోగి రమేష్

ఇబ్రహీంపట్నం, జనవరి 1, మనంన్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు వైసిపి వైపు మొగ్గు చూపుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలను ప్రజలు పూర్తిగా వ్యతిరేఖిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త జోగి రమేష్ పేర్కొన్నారు. కొండపల్లి గ్రామకమిటీ మరియు ఇబ్రహీం పట్నం మండల కమిటీ పలువురిని నియమిస్తూ మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు అడపా వెంకయ్యానాయుడు, మండల అధ్యక్షులు బొమ్మసాని వెంకట చలపతి, మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త జోగి రమేష్ ఆదేశాల మేరకు పలువురి నియామక ఉత్తర్వులు సోమవారం జారీ చేశారు. ఇబ్రహీం పట్నం మండల లీగల్ సెల్ అధ్యక్షులుగా ఎండి మసూద్‌అలీజిన్నా, మండల మహిళా ఉపాధ్యక్షురాలిగా లిల్లీజేమ్స్, సహాయ కార్యదర్శిగా వై జసింత, మండల మైనార్టీ సెల్ కార్యదర్శిగా ఎస్‌కె జాని షరీఫ్, కొండపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులుగా కె శ్రీనివాసరావు, సిహెచ్ శ్రీనివాసరావు, ఎస్‌కె సలీమ్, ప్రధాన కార్యదర్శిగా కె వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా వై రామలింగేశ్వరరావు, కార్యనిర్వహక కార్యదర్శిగా ఎండి గౌస్‌పాషా, సహాయ కార్యదర్శులుగా ఎం ఏసుదాసు, వి రవికుమార్, బిసి సెల్ అధ్యక్షులుగా వి సుబ్బారావు, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా పఠాన్ ఇమామ్‌ఖాన్, మహిళా అధ్యక్షురాలిగా కె రాజ్యలక్ష్మి, యువసేన విభాగం అధ్యక్షులుగా ఎండి ఖాజాలు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి మునగాల సాంబిరెడ్డి, ఎంపిపి చెరుకు నూతలరావు, పలువురు పాల్గొన్నారు.

నందిగామలో అన్నా క్రికెట్ అకాడమీ ప్రారంభం



నందిగామలో క్రికెట్ అకాడమీని ప్రారంభిస్తున్న తోటకూర కోటేశ్వరరావు

నందిగామ, జనవరి 1, మనంన్యూస్ : విద్యార్ధులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, ప్రతి ఒక్క విద్యార్ధి క్రీడల్లో రాణించడం వల్ల ఎన్నో అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు తోటకూర కోటేశ్వరరావు పేర్కొన్నారు. నందిగామ జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంలో అన్నా క్రికెట్ అకాడమీని తోటకూర కోటేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు ప్రాధాన్యత కల్పించడం హర్షించదగ్గ విషయమని కోచ్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో అతిధులుగా టీచర్స్ అసోసియేషన్ నాయకులు పటాపంచల రామారావు మాట్లాడుతూ విద్యార్ధులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని కోరారు. టిఎన్ఎస్ఎఫ్ టీడర్ యరగాని రామకృష్ణ, ప్రతిభ బ్లూమింగ్ స్కూల్ డైరెక్టర్ ఎండి మస్తాన్, పిఇటి కంపా శ్రీనివాసరావు, ప్రకాష్, కోచ్‌లు బాషా, గోపి తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరం కొత్త ఉత్సాహాన్నివ్వాలి నేతలు



ఎంపీ మాగంటి, మాజీ ఎమ్మె ల్యే జయమంగళ, డీఎన్నార్

కైకలూరు, జనవరి 01, మనం న్యూస్: నూతన ఆంగ్ల సంవత్సరం 2018 ప్రజలకు కొత తేవాలని రాష్ట్ర వైద్యవిద్య ఆరోగ్యశాఖా మంత్రి, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, ఏలూరు ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు(బాబు), మాజీఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, వైఎస్సార్‌పీ కైకలూరు నియోజకవర్గ ఇంచార్జి దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్)లు ఆకాక్షించారు. ప్రతి కుటుంబంలో ఆనందోత్సాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా మండంలలోని వరాహాపట్నంలోని తన నివాసంతో మంత్రి కామినేనిని, ఎంపీ మాగంటిని ఆయన నివాసంలో, మాజీ ఎమ్మెల్యే జయమంగళను నూతనంగా ప్రారంభించిన పార్టీ కార్యాలయంలో, మాజీఎమ్మెల్సీ కమ్మిలిని ఆయన నివాసంలో, వైసీపీ నేత డీఎన్నార్‌ను ఆయన నివాసంలో అభిమానులు ఆయా పార్టీ కార్యకర్తలు కలసి పుష్పగుచ్చాలుఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

నేటి నుంచి జన్మభూమిమావూరు కార్యక్రమాలు

కైకలూరు, జనవరి 01, మనం న్యూస్: జన్మభూమిమావూరు కార్యక్రమాలు జనవరి 2 నుంచి కైకలూరు మండలం లోని అన్ని గ్రామాల్లో నిర్వహించునున్నారు 2న కైకలూరు మండలంలోని వేమవరప్పాడు, తామరకొల్లు 3న చటాకాయ్, వదర్లపాడు, గోనెపాడు (మండల పరిషత్ పాఠశాల వద్ద) 4న దొడ్డిపట్ల, రామవరం, నర్సయిపాలెం(మండల పరిషత్ పాఠశాల వద్ద) 5న ఆటపాక(శివాలయం వద్ద), కైకలూరు 6న శ్యామలాంబపురం, వింజరం 7న ఆచవరం, గోపవరం 8న రాచపట్నం, వరహాపట్నం(మార్కెట్ వద్ద), భుజబలపట్నం 9న కొట్టాడ, పెంచికలమర్రు(కమ్యునిటిహాల్ వద్ద), పల్లెవాడ (మండల పరిషత్ పాఠశాల వద్ద) 10న శృంగవరప్పాడు (కమ్యునిటిహాల్ వద్ద), గుమ్మలపాడు (కమ్యునిటిహాల్ వద్ద), పందిరిపల్లిగుడెం, ఆలపాడు 11న సీతనపల్లి గ్రామాల్లో జన్మభూమి మావూరు కార్యక్రమాలు అయగ్రామాల్లొ పంచాయితి కార్యాలయాల వద్ద జరుగుతాయన్నారు. ఇవి యంపిడివో అద్యక్షతన జరుగుతాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

శ్రీ శివానంద సుపథ్ ఫౌండేషన్ స్టాల్ ప్రారంభం



స్టాల్‌ను ప్రారంభిస్తున్న గెంటేల వెంకటరమణ

జగ్గయ్యపేట జనవరి 1 మనం న్యూస్:

విజయవాడ పుస్తక ప్రదర్శన శాలలో ఏర్పాటు చేసిన శ్రీ శివానంద సుపథ్ ఫౌండేషన్ స్టాల్‌ను ప్రముఖ తాత్వికులు, గురుధామ్ వ్యవస్థాపకులు గెంటేల వెంకటరమణ, వసంతలక్ష్మి దంపతులు సోమవారం ప్రారంభించారు. 39వ స్టాల్‌గా ఏర్పాటు అయిన పుస్తక విక్రయశాలలో సద్గురు శివానందమూర్తి రచనలు, వెంకటరమణ రచనలతోపాటు పలువురు విశేష్టవ్యక్తుల రచనలు అందుబాటులో ఉంచారు. సనాతన ధర్మం ప్రతిబింబించే విశిష్ట గ్రంథాలు అందుబాటులో ఉన్నాయని సనాతన ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు హనుమంతరావు, వీటల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమార్ భాగవతుల శివసాయి, శ్రీనివాసరావు, సంపర అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాల సందర్భంగా ఇసుక కూపన్లు నిలిపివేత

జగ్గయ్యపేట రూరల్ జనవరి 1 మనం న్యూస్: జన్మభూమి, మాఊరు కార్యక్రమాలు మంగళవారం నుండి మొదలవుతున్న సందర్భంగా ఇసుక కూపన్లు నిలివేయుచున్నామని ఎంపిడివో ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 12 నుండి 15వ తేదీ వరకు సంక్రాంతి సంరాలు ఉన్నందున ఇసుక కూపన్లు తాత్కాలికంగా నిపివేయడం జరుగుతుందని తెలియజేశారు.

(Dwaraka) https://t.me/telugudailynews

అధికారులు పక్కా సమాచారంతో హాజరు కావాలి

పెనుగంచిప్రోలు, జనవరి 1, మనం న్యూస్:

రెండో తేదీ నుంచి నిర్వహించనున్న జన్మభూమి గ్రామసభలకు అన్ని శాఖల అధికారులు పక్కా సమాచారంతో హాజరు కావాలని మండల ప్రత్యేక అధికారి ఈశ్వ రయ్య సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల, గ్రామ స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులతో జన్మ భూమి సభల నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంపిపి వెల్ది జ్యోతి, జడ్పీటిసి సభ్యురాలు గింజుపల్లి శ్రీదేవి, ఎంపిడివో శ్రీనివా సరెడ్డి పాల్గొన్నారు. 11వ తేదీ వరకు నిర్వహించనున్న సభలకు అధికా రులంతా విధిగా హాజరు కావాలని స్పష్టం చేశారు. అనిగండ్లపాడు సర్పంచి కనకపూడి ప్రియాంక మాట్లాడుతూ గడిచిన మూడు జన్మభూమి సభల్లో పింఛన్లకు సంబంధించి అందజేసిన అర్జీలు అపరిష్కృతంగా ఉ న్నాయన్నారు. అర్హులకు ఫించన్లు మంజూరు చేయాలని ఈశ్వరయ్యను కోరారు. సభలు సజావుగా జరిగేలా పోలీసులు మందస్తు చర్యలు తీసుకో వాలని ఎస్.ఐ అవినాష్‌కు అధికారులు సూచించారు.

అన్నదానానికి విరాళాలు

పెనుగంచిప్రోలు, జనవరి 1, మనం న్యూస్: శ్రీ లక్ష్మీతిరుపతమ్మ అ మ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న అన్నదానం విభాగానికి కొణ కంచికి చెందిన సామినేని కోటేశ్వరరావు ఆదివారం రూ.10 వేలు విరాళం గా అం దజేశారు. గుంటూరులోని సీతారానగర్‌కు చెందిన కోడిపల్లి రాజా రావు రూ.16 వేలు అందజేశారు. వారి నుంచి ఆలయ చైర్మన్ కర్ల వెంకట నా రాయణ, ఈవో ఎం.రఘునాథ్ నగదు అందుకుని అమ్మవారి శేషవ స్త్రాల తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొణకంచి సర్పంచి కాసాని శ్రీనివా సరావు పాల్గొన్నారు.

యూటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

జగ్గయ్యపేట, జనవరి 1, మనం న్యూస్:

యూటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం 2018 క్యాలెండర్‌ను జగ్గయ్యపేట ఏఎంసి చైర్మన్ మల్లెల గాంధీ ఆవిష్కరించారు. గ్రామంలో ఎంపిపి పాఠ శాలలో జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయ స మస్యలపై స్పందించే సంఘం యూటిఎఫ్ మాత్రమేనన్నారు. మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు అజ్మీరు శ్రీను, హుస్సేన్, హెచ్ఎం వి.కృష్ణ య్య, జిల్లా ప్రధానకార్యదర్శి దస్తగిరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్వీ సత్య నారాయణ, పులి శ్రీనివా సరావు, ఏ.గోవిందరాజులు, ఎం సూర్యనా రాయణ పాల్గొన్నారు.

రంగుల మహోత్సవాన్ని విజయవంతం చేయండి

పెనుగంచిప్రోలు, జనవరి 1, మనం న్యూస్:

గ్రామంలో వేంచేసియున్న శ్రీతిరుపతమ్మవారి రంగుల మహో త్సవానికి గ్రామస్తులు అందరూ సహకరించాలని ఆలయ ఈవో మంచనపల్లి రఘునాథ్, చైర్మన్ కర్ల వెంకటనారాయణ పేర్కొ న్నారు. లయ పాలకవర్గ సమావేశం చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జనవరి 8 నుంచి ప్రారంభమయ్యే రంగుల ఉత్సవం, పెద్ద తిరునాళ్ళ, మార్చిలో జరిగే చిన్న తిరునాళ్ల ఉత్సవాలకు సంబంధించి పాలకవర్గంలో చర్చించారు. రంగుల ఉత్సవం, పెద్ద తిరునాళ్లకు 10 పనులకు గాను రూ.40.20 లక్షలు, చిన్నతిరునాళ్లకు 7 పనులకు గాను 29.75 లక్షలతో అంచనాలు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో డీఈ రమ, ఏఈవోలు మేడా గోపాలరావు, జంగం శ్రీనివాసరావు, ఏఈ రాజు, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు జన్మభూమి మాఊరు కార్యక్రమాలు

వత్సవాయి, జనవరి 1, మనం న్యూస్:

మండలంలోని కాకరవాయి, తాళ్ళూరు, మాచినేనిపాలెం గ్రామాల లో జన్మభూమి, మాఊరు కార్యక్రమాలు మంగళవారం నిర్వహించనున్న ట్లు ఎంపిడివో జయచంద్రగాంధీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ పాల్గొంటారని ఆయన తెలిపారు.

కార్పొరేషన్ల ద్వారా లబ్ధిధారులకు రుణాలు

- ఎమ్మెల్యే తంగిరాల

నందిగామ, జనవరి 1, మనంన్యూస్: చంద్ర బాబు సర్కారు పేదల అభివృద్ధే ప్రధాన క్ష్యంగా పని చేస్తున్నారని, రాష్ట్రంలో వివిధ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడి రుణాలు మంజూరు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికే దక్కుతుందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామానికి చెందిన లబ్ధిదారుడు ఆంజనేయులుకు బిసి కార్పొరేషన్ ద్వారా మంజూరైన ఆటో తాళాలను ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సోమవారం అందచేశారు.



ఆటో తాళాలను లబ్ధిదారుడికి అందచేస్తున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వం రుణాలు మంజూరు చేస్తుందని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా పని చేస్తుందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పెద్దఎత్తున ప్రజల్లోకి తీసుకువెళ్లి 2019 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని అభివృద్ధి చేస్తు న్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరులపాడు మండల తెలుగుదేశం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

జగ్గయ్యపేట, జనవరి 1, మనం న్యూస్:

పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు అబ్బురపరిచే విధంగా జరిగాయి. ఆదివారం అర ర్ధరాత్రి నుంచి ప్రజలు రోడ్లపైకి వచ్చి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ప్రధాన పార్టీలు అయిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ లు అర్ధరాత్రి తమతమ పార్టీ నేతలు, కార్యకర్తలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఉదయం నుండి నియో జకవర్గంలోని ప్రజలు, అధికారులు, శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, మాజీమంత్రి నెట్టెం రఘురాం, మున్సిపల్ చైర్మన్ ఇంటూరి రాజ గోపాల్ (చిన్నా) నివాసాలకు వెళ్ళి నూతన సంవ త్సర శుబాకాంక్షలు తెలియజేశారు.



ఉదయభాను నివాసంలో భారీ కేక్‌ను కట్‌చేస్తున్న ఉదయభాను దంపతులు

ఉదయభాను నివాసంలో...

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి సామినేని ఉదయభాను నివాసంలో నూతన సంవత్సర వేడుకలు కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. పెద్దఎత్తున ఉదయభాను నివాసానికి ప్రజలు తరలిరాగా అభిమానుల సమక్షంలో ఉదయభాను దంపతులు భారీ కేక్‌ను కట్ చేశారు.

ఈ సందర్భంగా ఉదయభాను మాట్లా డుతూ నియోజకవర్గ ప్రజలు నూతన సంవత్స రంలో ఆయురు ఆరోగ్యాలతో జీవించాలని ఆకాం క్షించారు.

శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ నివాసంలో...

శాసనసభ్యులు శ్రీరా రాజగోపాల్ నివాసానికి ఉదయం నుంచే కార్యకర్తలు, అభిమానులు, వివిధ శాఖల అధికారులు పెద్దఎత్తున తరలివచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కేక్‌ను కట్‌చేసి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం నియోజకవర్గ ప్రజలకు సుఖశాం తులు కలగాలని ఆకాంక్షించారు.

మాజీమంత్రి నెట్టెం రఘురాం నివాసంలో

మాజీమంత్రి నెట్టెం రఘురాం నివాసానికి ఉదయం నుంచి అభిమానులు, పార్టీ కార్యకర్తలు తరలివెళ్ళి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శాసనసభ్యులు శ్రీరాం రాజ గోపాల్, మున్సిపల్ ఫ్లోర్‌లీ డర్ యలమంచిలి రాఘవ, 11వ వార్డు కౌన్సిలర్ చారు గుండ్ల వెంకట లక్ష్మీనారా యణ (కొండ) మాజీమంత్రి నివాసానికి వెళ్ళి నూతన సం వత్సర శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా నెట్టెం రఘురాం నూతన సంవత్సవ వేడుకల్లో భాగంగా కేక్ ను కట్ చేశారు.

మున్సిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ నివాసంలో...

మున్సిపల్ చైర్మన్ ఇం టూరి రాజగోపాల్ (చిన్నా) ని వాసానికి మున్సిపల్ అధికా రులు చిన్నా అభిమానులు భారీగా తరలివచ్చి చైర్మన్‌కు నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భం గా చిన్నా కేక్ కట్ చేశారు.



శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్‌కు నూతన సంవత్సర శుభాకంక్షలు తెలుపుతున్న పాత్రికేయులు



మాజీంమంత్రి నెట్టెం రఘురాంకు కేక్‌ను తినిపిస్తున్న కౌన్సిలర్ చారుగుండ్ల కొండ

ప్రతిఒక్కరి కుటుంబాల్లో ఆనందాలు విరబూయాలి

• ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ, జనవరి 1, మనంన్యూస్: ఎన్నో ఆటుపోట్ల నడుమ అన్నిటిని దాటుకుంటూ 2018లో అడుగు పెట్టడం సంతోషంగా ఉందని నియోజకవర్గ ప్రజలందరికీ, అన్ని శాఖల అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా అధికారులు, నాయకులు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను ఆమె కార్యాలయంలో కలుసుకుని బొకేలు, పుష్పగుచ్ఛాలతో ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం అందరికీ తోడ్పాటునందించే విధంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, రైతులకు పంటలు పండి దిగుబడులు అధికంగా రావాలని, విద్యార్థిని విద్యార్థులు చదువులో రాణించాలని ప్రతి కుటుంబంలో ఆనందాలు వెల్లివిరియాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపిన వారిలో మార్కెట్ యార్డు ఛైర్మన్ చిరుమామిళ్ళ శ్రీనివాసరావు(బుజ్జి), కంచికచర్ల ఎఎంసి ఛైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, జెడ్పీటీసీలు వాసిరెడ్డి ప్రసాద్, కోగంటి బాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రాటకొండ కోటేశ్వరరావు, నందిగామ సిఐ పివి రమణ, ఎంఆర్‌ఓ శ్రీరామకృష్ణ, మున్సిపల్ ఛైర్‌పర్సన్ వైవి పద్మావతి, మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధులు, టిడిపి పట్టణాధ్యక్షులు కొండూరు వెంకటరమణ, ఎంఎ భాషా, ఇంటమాల ప్రవీణ, ఆనంద్, నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు శుభాకాంక్షలు తెలియచేస్తున్న సిఐ పివి రమణ, ఎస్ఐలు, సిబ్బంది


ఎమ్మెల్యే కార్యాలయంలో నూతన సంవత్సర కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య


కేక్ కట్‌చేస్తున్న రావి వెంకటరమణ

ఘనంగా వై.కా.పా. ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు


పొన్నూరు జనవరి 01 మనం న్యూస్: వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పొన్నూరు పట్టణం, మండలాల్లో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం రాత్రి వివిధ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో గుంటూరు పార్లమెంట్ అధ్యక్షుడు, పొన్నూరు నియోజక వర్గ సమన్వయకర్త, మాజీ యం.యల్.ఎ. రావి వెంకటరమణ పాల్గొని నియోజక వర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పొన్నూరు పట్టణములోని 7వ వార్డులో పార్టీ నాయకుడు రఘు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న రావి వెంకటరమణ భారీ కేక్‌ను కట్‌చేసి అక్కడ ప్రజలకు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలగాపాలెం రామమందిరం వద్ద వై.యస్.ఆర్.పార్టీ యువజన విభాగ పట్టణ అధ్యక్షుడు అమిరినేని సాంబశివరావు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో పాల్గొని కేక్ కట్‌చేశారు. మండల పరిధిలోని దండమూడి గ్రామములో ఏర్పాటుచేసిన వేడుకలలో ఆయన పాల్గొన్నారు. స్థానిక లూథరన్ చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రానున్న కాలంలో పార్టీని మరింత పటిష్ఠంగా ముందుకు నడుపుతూ, ప్రజలకు రాజన్న పాలనను అందించేందుకు చేపట్టబోతున్నారని ఆయన తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఈ నూతన సంవత్సరంలో ఆయురారోగ్య, ఐశ్వర్యాలు కలగాలని కోరారు. ఈ సందర్భంగా జరిగిన వివిధ వేడుకలలో బొనిగల వేణు ప్రసాద్, ఆకుల వెంకటేశ్వరరావు, బోయిన శివనాగరాజు, పట్టెల సుబ్బారావు, చందోలు మాణిక్యారావు, ముక్కాల విజయబాబు, షేక్ షఫియుతుల్లా, షేక్ నాజర్, షేక్ సుల్తాన్, అల్లం సాంబయ్య, అమిరినేని సాంబశివరావు తదితర నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని రావి శుభాకాంక్షలు తెలియజేశారు.



అన్నివర్గాలకు సేవలందించటమే మా లక్ష్యం

బాపట్ల జనవరి 1 (మనంన్యూస్ ప్రతినిధి): నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పలు రాజకీయనాయకులు, మాజీనేతలు నూతన సంవత్సర కేకును కోసి, బాపట్ల నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి వై.యస్.ఆర్.సి. కార్యాలయంలో సోమవారం నియోజకవర్గంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానులతో కలిసి నూతన సంవత్సర కేకును కట్ చేశారు.ఆయన మాట్లాడుతూ ఏన్ని కష్టనష్టలనైన ఎదుర్కోని నూతన సంవత్సరంలో అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానన్నారు.అన్ని వర్గాల ప్రజలకు తాను ఎప్పుడు అండగా వుంటానని, నియోజకవర్గ ప్రజలు నూతన సంవత్సరంలో వినూత్నంగా తీర్పు చెప్పనున్నారని రఘుపతి అన్నారు.

నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సోమవారం తెలుగుదేశంపార్టీ కార్యలయంలో గుంటూరుజిల్లా ఎమ్మెల్సీ, టిడిపి.బాపట్ల అసెంబ్లీ ఇన్‌చార్జ్ అన్నం సతీష్ ప్రభాకర్ నూతన సంవత్సర కేకును కోసి, నియోజకవర్గ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది నియోజకవర్గంలో సుమారు 600 కోట్లతో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. కర్లపాలెంలో రూ.3 కోట్లతో మంచి నీటి పథకాన్ని ఏర్పాటుచేసి రానున్న వేసవిలో దాహార్తిని నివారిసామన్నారు.ఈ ఏడాది జన్మభూమి 5వ విడత కార్యక్రమాన్ని వినియోగించుకోని అందరూ లబ్ధి పొందాలని కోరారు.బాపట్ల పట్టణం,మడలం, కర్లపాలెం ,పి.వి.పాలెం మండలం నుంచి విచ్చేసిన వేలాది మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, శ్రేయోభిలాషులు , వివిధ శాఖలు చెందిన ఉద్యోగులు, అధికారులు అన్నం సతీష్‌ను పూలదండలతో,దుశ్సాలువాలతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పండ్లు, స్వీట్‌ప్యాకెట్లు, క్యాలెండర్లు, డైరీ లు,పలుబహుమతులను అందజేశారు. తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు విచ్చేసిన వేలాది మందికి అల్పాహారం భోజన వసతులు కల్పించారు. వేగేశన ఫౌండేషన్ ఛైర్మన్, తెలుగుదేశం పార్టీ నాయకుడు వేగేశన నరేంద్రవర్మ వేగేశన పౌండేషన్ కార్యలయం ఆవరణలో నూతన సంవత్స కేకు కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం అధిష్ఠానం నిర్ణయాలమేరకు వారు పిలుపుఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసి నియోజకవర్గంలో పార్టీ మరింతగా బలోపేతం చేస్తామన్నారు.అన్ని వర్గాల ప్రజలు తెలుగుదేశంపార్టీకి తమఅండదండలు అందిస్తున్నారన్నారు. గత మూడేళ్ళుగా తాను చేస్తున్నా సమాజసేవ కార్యక్రమాలను ఆధ్యాత్మిక సాహితి,సాంస్కృతిక కార్యక్రమాలకు ఈ నూతన సంవత్సరంలో అధిక ప్రాధాన్యత నిచ్చి తనవంతు సహయసహకారాలు అందిస్తామన్నారు. అయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు విచ్చేసిన పార్టీ కార్యకర్తలు,అభిమానులు భారీ విందునిచ్చారు.


కొత్తఏడాదికి స్వాగతం పలుకుతున్న పార్టీలనేతలు మాజీ నేతలు కేకును కోసి శుభాకాంక్షలు తెలుపుతున్నా దృశ్యం



(Dwaraka) https://t.me/telugudailynews